TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 45 గురువారం, మార్చి 12, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# రహదారుల అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్ష..



**హైదరాబాద్, మార్చి 11:** తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చే విధంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రవాణా, వైద్య రంగాల్లో భారీ మార్పులకు సీఎం రేవంత్ రెడ్డిశ్రీకారం చుట్టారు. అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల నెట్ వర్క్ ను అభివృద్ధి చేయాలని అన్నారు. నగరంలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో వీపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి చేయడానికి కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్య ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాలలో పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులకు సూచించారు.రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు నిర్మించి, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని సీఎం తెలిపారు. దీని వల్ల జిల్లాల ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. రోడ్ల అభివృద్ధి పనుల్లో భూ సేకరణ వంటి అడ్డంకులు కలగకుండా రెవెన్యూ విభాగాల మధ్య పూర్తి సమ న్వయం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తకుండా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని, దీనిపై సాధ్యాసాధ్యాలు నిశితంగా అధ్యయనం చేయాలని సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఇక పేద ప్రజలకు అత్యాధునిక వైద్యం చేరువ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న అన్ని టీచింగ్ హాస్పిటల్స్, పెద్ద ఆసుపత్రుల పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచి, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు.

# యువరాజుకి ఏమీ తెలీదు

## : ప్రధాని మోదీ



**తిరువనంతపురం, మార్చి11:** ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయ నకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు.బుధవారం కేరళలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు.

### పేదవాడు ఆత్మగౌరవంతో బతకాలన్నది

# మా ప్రభుత్వ సంకల్పం

## : డిప్యూటీ సీఎం



**ఖమ్మం జిల్లా, మార్చి 11:** ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో బతకాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ(బుధవారం) ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ. 22, 500 కోట్లతో రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని అన్నారు.' ప్రతిపక్షాలు ఈ ప్రజా ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయి . కొందరు ప్రభుత్వానికి అడ్డుపడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో పేదల నిస్సహాయతను అడ్డు పెట్టుకుని దోపిడీకి పాల్పడ్డారు. కానీ ఈ ప్రభుత్వం పేద వాళ్ల అభివృద్ధి కోసం కృషి చేస్తోంది. ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో బ్రతకాలి అన్నది ఈ ప్రభుత్వ సంకల్పము. ఇవాళ 412 మంది లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేస్తున్నాము. ఇకపై మీరెవరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. ఇకపై నిర్భయంగా ఆత్మగౌరవంతో మీ ఇంట్లో మీరు బతకొచ్చు' అని వెలుగుమట్ల ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే మాయగాళ్ల పార్టీ

## : కేటీఆర్



**హైదరాబాద్, మార్చి 11:**కాంగ్రెస్ పార్టీ అంటేనే మాయగాళ్ల పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యా నించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ పార్టీపైన, వారి సర్కారుపైన విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా ఖమ్మం కార్పోరేషన్ పరిధి లోని వెలుగుమట్లలో వెయ్యి మంది పేదల ఇళ్లను ప్రభుత్వం కూలగొట్టిన ఘటనపై ఆయన మండిపడ్డారు. భూదాన్ భూముల్లో ఇళ్లు కట్టుకున్న పేదలను బలవంతంగా గెంటేసిందని, గతంలో అదే భూదాన్ భూముల్లో కొంతభాగాన్ని నాటి కాంగ్రెస్ ప్రభు త్వం ప్రైవేటు వ్యక్తులపరం చేసిందని ఆరోపి ంచారు.తెలంగాణ వార్తలుకేటీఆర్ ఇంకా ఏమర్నారంటే.. 'వాస్తవానికి వెలుగుమట్లలో ఇండ్లు కూలగొట్టిన ప్రాంతంలోని భూములు భూధాన్ భూములు. 1950ల్లో ఆచార్య వినోభాబావే నాయకత్వంలో జరిగిన భూదానోద్యమంలో పలువురు దాతలు భూములు దానం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మొత్తం లక్ష ఎకరాల భూమిని దానం చేశారు. అదేవిధంగా వెలుగుమట్లలో కూడా ఇద్దరు దాతలు 62 ఎకరాల భూమిని భూదాన్ బోర్డుకు విరాళంగా ఇచ్చారు. 1989లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేవరకు కూడా ఆ భూమి భూదాన్ బోర్డు పేరుతోనే పట్టాతో ఉంది. దాదాపు 30 ఏళ్లకుపైగా భూదాన్ బోర్డు పేరు మీద ఉన్న ఆ భూములను నాడు కాంగ్రెస్ అధికా రంలోకి రాగానే ప్రైవేటు వ్యక్తుల పేర్ల మీదకు మార్చింది' అని మండిపడ్డారు.'కాంగ్రెస్ అంటేనే మాయగాళ్లు. కాబట్టి భూమిని మాయం చేసింర్రు. మిగిలిన భూమి అట్లనే ఉంది. ఆ భూమిని 2014 ఏప్రిల్‌లో ఆంధ్రప్రదేశ్ భూదాన్ బోర్డు 1,895 మందికి పట్టాలు చేసింది. ఆ భూమిలో గత పది పన్నెండు ఏళ్లలో దాదాపు 1000 మంది ఇళ్లు కట్టుకుని నివాసాలు ఉంటున్నరు. మధ్యలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు ఆ భూముల చుట్టుపక్కల ఆక్రమణలు జరుగుతున్నయని ఫిర్యాదులు వచ్చినయ్. అయినా తా ము పరిశీలించాలని అధికారులకు చెప్పినం తప్ప ఎక్కడా పేదల ఇళ్లను కూల్చలేదు. కేసీఆర్ హయాంలో జీవో నెంబర్ 58 కింద తాము లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినం. ఒక్క హైదరాబాద్‌లోనే లక్షన్నర మందికి పట్టాలు అందజేసినం. ఖమ్మం పట్టణంలో కూడా 58 జీవో కింద ఇచ్చినం.

# కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో విసిరేస్తే తప్పు.. తెలంగాణను రక్షించలేం

## : బండి సంజయ్



**హైదరాబాద్, మార్చి 11:**కడియం శ్రీహరి, దానం నాగేందర్ లపై అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ డిస్మిస్ చేయడం దారుణమని కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శిం చారు. కన్నతల్లే బిడ్డను చంపడం ఎంత పాపమో.. శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంత కంటే పాపమని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. శాసన వ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసినప్పటికీ అనర్హత వేటు వర్తించకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రచారం చేసినా పార్టీ ఫిరాయించలేదని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. గాంధీభవన్‌లో సంసారం చేస్తూ.. కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నా ఫిరాయింపులు వర్తించకపోవడం ప్రజాస్వామ్యానికే చేటు అని బండి సంజయ్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయ ంగా కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించింది నిజం కాదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి దీనిపై వెంటనే స్పందించాలని చేశారు.

### ఫిరాయింపులపై కేటీఆర్

# మాట్లాడటం విడ్డూరం

## : మంత్రి సీతక్క



**హైదరాబాద్, మార్చి 11:** బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పుపై మంత్రి సీతక్క స్పందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫిరాయింపులపై మాజీ మంత్రి కేటీఆర్ మాట్లా డడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేటీఆర్.. ముందు క్షమాపణలు చెప్పి మాట్లాడాలని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలను తీసుకు న్నారని.. మండలి చైర్మన్ పదవి లాగేసుకున్నారని గురు్తచేశారు.తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డిలకు నేరుగా మంత్రి పదవులు ఇచ్చిన విషయాన్ని కేటీఆర్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. కేటీఆర్ నీతి మంతుడైనట్టు మాట్లా డుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు.


### లోక్‌సభ స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం..

# రాహుల్ గాంధీపై అమిత్ షా ఫైర్



**న్యూఢిల్లీ :**లోక్‌సభలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షాలు స్పీకర్ ఓంబిర్లాపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. బుధ వారం సాయంత్రం జరిగిన మూ జువాణి ఓటింగ్‌తో అవి శ్వాసం వీగిపో యింది. ఓటింగ్ అనంతరం సభను గురు వారానికి వాయిదావేశారు. స్పీకర్ ఓంబిర్లా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ గత నెలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షం ఆయనపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.దీనిపై మంగళవారం, బుధవారం చర్చ జరిగింది. అనంతరం జరిగిన ఓటింగ్‌లో తీర్మానం వీగిపోయింది. తీర్మానానికి కావాల్సిన సభ్యుల సంఖ్యా బలం లేకపోవడంతో తీర్మానం వీగిపోయింది. ఈ సందర్భంగా జరిగిన చర్చలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శలు చేశారు. 'సభలో ప్రతిపక్ష నేత మాట్లాడటాన్ని ఎవరు డిసైడ్ చేస్తారు. స్పీకరా.. కాదు. మీరే నిర్ణయించుకోవాలి. కానీ, మీకు మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు జర్మనీ, ఇంగ్లండ్‌లలో ఉంటారు. 16వ లోక్‌సభలో రాహుల్ గాంధీ హాజరుశాతం 52. సగటున 80 శాతం. 17వ లోక్‌సభలో ఆయన హాజరు శాతం 51. సగటున 66 శాతం. 18వ లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీలు మొత్తం 157.55 గంటలు మాట్లాడారు. అందులో రాహుల్ గాంధీ ఎన్నిగంటలు మాట్లాడారు.

# స్వర్ణవార్డు, స్వర్ణగ్రామాల ఉద్యోగుల్ని ఇకపై ఇలా.. సీఎం కీలక ఆదేశాలు



**అమరావతి :**ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు పేర్లు మార్చి స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామాలుగా మార్చినా వాటిలో పనిచేస్తున్న ఉద్యోగుల తీరుపై ప్రభుత్వం ఇంకా అసం తృప్తిగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఇవాళ అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా స్వచ్ఛాంధ్ర నిర్వ హణ చేప డుతున్నా కొన్ని ప్రాంతాల్లో సీరియస్ నెస్ రావడం లేదని చంద్రబాబు వ్యాఖ్యా నించారు. స్వర్ణ వార్డు, గ్రామ కార్యాల యాల్లోని సిబ్బందిని అవసరానికి తగ్గట్టుగా వినియో గించుకోవాలని సీఎం చంద్రబాబు కలెక్టర్లకు సూచించారు. పని విభజన చేసుకుని, అవసరాన్ని బట్టి స్వర్ణ వార్డు, గ్రామ కార్యాలయాల్లోని సిబ్బందిని సర్దుబాటు చేసుకోవాలన్నారు. ఇటీవల కాకినాడ, సామర్ల కోట లాంటి పట్టణాల్లో పర్యటించినప్పుడు రోడ్ల పక్కన చెత్త కనిపించిందని చంద్రబాబు తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు.స్వర్ణ గ్రామ, వార్డుల్లో మహిళా పోలీసుల సేవలను ఎవరూ వినియో గించు కోవటం లేదని, వారి సేవలను అవసరమున్న శాఖలు వినియోగించుకోవాలని చంద్రబాబు కలెక్టర్లకు సూచించారు. ఆర్ అండ్ బి, హెల్త్, మున్సిపల్ శాఖలకు వీరి ఎక్కువగా అవసరం ఉన్నట్టుగా చెబుతున్నారని తెలిపారు. స్వర్ణ, గ్రామ, వార్డు కార్యాలయాల్లోని సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా.. ఆ మేరకు సర్దుబాటు చేసుకునేలా కలెక్టర్లకు అధికారాలిస్తున్నామని తెలిపారు.

## పాల్వంచ 38 వ డివిజన్ లో వెలగని విద్యుత్ లైట్స్ స్థానంలో కొత్త లైట్లు ఏర్పాటు .. కార్పొరేటర్ బత్తుల

మధుచంద్..మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:

**11- 03- 2026 న పాల్వంచ పట్టణంలోని 38వ డివిజన్**లో పలు కాలనీల్లో పనిచేయని స్ట్రీట్ లైట్ల స్థానంలో కొత్త స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది.అలాగే పలు ప్రాంతాల్లో డ్రైనేజీల్లో క్లీనింగ్ పనులు చేపట్టి,డ్రైనేజీలను శుభ్రపరచడం జరిగింది.ఈ పనులు కార్పొరేటర్ బత్తుల మధుచంద్ పర్యవేక్షణలో సిబ్బంది నిర్వహించారు.ప్రజల ఆరోగ్యం మరియు పరిశుభ్రత దృష్ట్యా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అని మధుచంద్ తెలియ చేశారు.



## డీఈఓ గా వ్యవహరించిన సాయి కృష్ణకు అభివాదం చేస్తున్న ఛాత్రోపాధ్యాయులు.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**

మక్తల్ నియోజకవర్గం.జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.. మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు చక్కని వేషధారణతో ముస్తాబై చాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు.డీఈవోగా సాయి కృష్ణ,ప్రధానోపాధ్యాయులుగా శివశంకర్,ఉపాధ్యాయులుగా భాను ప్రసాద్ ప్రసాద్,అరుణ్,చరిత, అంకిత,నందిని,పల్లవి, భానుప్రియ,సాయి తేజ,ధనుష్,శ్రీకాంత్,జస్వంత్,అభిమన్య తదితరులు వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ భీమ్ రెడ్డి,సిబ్బందిచే బహుమతి ప్రధానోత్సవం చేశారు.

## క్రీడా అంశాలలో.విద్యార్థులకు ఉచితంగా. మెరుగైన శిక్షణ



**మన. మహతి న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ క్రీడా పాఠశాలలలో ప్రవేశం కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న బాల బాలికలకు, మక్తల్ ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి మక్తల్ మున్సిపాలిటీ ప్రక్కన గల ప్రాథమిక పాఠశాలలో, 7 క్రీడ అంశాలలో ఉచితంగా మెరుగైన శిక్షణ ఇస్తున్నట్లు అధ్యక్షుడు, విశ్రాంత పి ఈ టి బి.గోపాలం తెలిపారు. ఈనెల 11న 12 మంది బాల బాలికలకు క్రీడా దుస్తులు అందజేసి నట్లు బి .గోపాలం తెలిపారు.ఎంపీపీఎస్ జి.పి పాఠశాలలో ఎస్జీటీ టీచరుగా పనిచేస్తున్న జాతీయ స్థాయి (ఖో ఖో సిల్వర్ మెడల్) క్రీడాకారిణి బి. దీప తన విద్యార్థులను క్రీడా పాఠ శాలకు పంపాలనె తపనతో ఆన్లైన్లో దరఖాస్తు చేయించి, వారికి నా ద్వారా క్రీడలలో శిక్షణ ఇప్పిస్తున్నారని బి.గోపాలం తెలిపారు. ఇంకా ఎవరైనా క్రీడా పాఠశాలలో ప్రవేశం కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు ఉంటే, వారు కూడా ఈ శిక్షణలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు .ఈనెల 27 వరకు ఈ శిక్షణ శిబిరం జరుగుతుందని, ఈనెల 28 నుండి మార్చి 1 వరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా స్థాయి క్రీడా పాఠశాల కొరకు జరుగు ఎంపికలో పాల్గొంటారని బిగోపాలం తెలిపారు. మిగతా వివరాలకు 7702713139 ను సంప్రదించగలరు.

## కాత్రేవపల్లి.పాఠశాలలో. ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.ఎంపీయుపిఎస్. కాత్రేవపల్లి పాఠశాలలో బుధవారం స్వపరి పాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది.
కార్యక్రమంలో కలెక్టర్ గా జయలక్ష్మి జిల్లా విద్యా శాఖ అధికారిగా ఐశ్వర్య,మండల విద్యా శాఖ అధికారిగా- మేఘన,కాంప్లెక్స్ హెచ్.యం గా అఖిల,ప్రధాన ఉపాధ్యాయుల గా - వరుణ్,ఉపాధ్యాయులు గా మణి వర్ధన్,అరవింద్,ప్రణీత,వనిత, అఖిల, రంజిత్, వెంకటమ్మ, జ్యోతి, కురుమక్క వ్యవహారించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం వల్ల విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, ఉపాధ్యాయుల పట్ల మరింత గౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ కుమార్ ,రమేష్, ప్రవర్ధన్ , రాజేష్,పూజిత,శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వరంగల్ లో కొణిదెల సుష్మిత జన్మదిన వేడుకలు

**- కొణిదెల సుష్మిత అభిమాన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బొట్ల మహర్షి**







**హనుమకొండ, మార్చి 11:** కొణిదెల సుష్మిత జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మల్లికంబ మనోవికాస కేంద్రం లో అనాథ పిల్లలు,మనోవికాస పిల్లలు, మూగ,చెవిటి, అంధుల పిల్లల మధ్య గణనీయంగా పుట్టిన రోజు వేడుకలు.. వారి చేతుల మీద ది ఏజ్ ఆఫ్ 14 టు 25 ప్రొటెక్ట్ యువర్ లైఫ్ అనే పుస్తకం ఆవిష్కరణ.వరంగల్ రెడ్ క్రాస్ సొసైటీ లో రక్త దాన కార్యక్రమం.ఈ కార్యక్రమంలో కొణిదెల సుష్మిత అభిమాన సంఘం అధ్యక్షులు బొట్ల మహర్షి మాట్లాడుతూ.. 2001 నుండి కొణిదెల సుష్మిత కి అభిమానిని కాఫీ బాయ్ గా పని చేస్తూ మొదటి సారి చూసినప్పుడే తన సంప్రదాయానికి, సింపుల్ సిటీ కి అభిమాని అయ్యా ఒక స్టార్ కూతురు ఇంత సింపుల్ అందరిని ప్రేమ జాలి దయతో చూడటం చిన్న వారిని కూడా మర్యాదగా మాట్లాడటం తో తన మీద అభిమానం పెరిగింది అయితే ఆ అభిమానం ఎలా చూపించాలో ఎలా తెలియపర్చాలో తెలియక నాలో నేను బాధపడేవారిని ఆ రోజులో బర్త్ డే కి బ్యానర్స్ కడితే నన్ను కొడతారు అనుకొని తను ఏదో ఒక రంగం లో సక్సెస్ వరకు ఎదురుచూశా చివరికి సినీ నిర్మాత గా సక్సెస్ అయ్యాక నేను అభిమాన సంఘం ను స్థాపించ చాలామంది అనుమానం చిరంజీవి కి,రామ్ చరణ్ కి , పవన్ కల్యాణ్ వాళ్ళకు అభిమాన సంఘాలు ఉండాలి కానీ సుష్మిత కి అభిమాన సంఘం ఉండటం ఏంటి అని కానీ మంచి మనస్సు తొలిచూపులో కలిగిన భావం నాకు అభిమానిగా మార్చింది..తనను డైరెక్ట్ గా కలవాలని లేదు ఏలాంటి ప్రయత్నం చేయను నాకు సినిమా అవకాశం కోసం నేను చేయటం లేదు ..నాకు టి జి ఆర్ టి సి లో ఉద్యోగి గా,లాయర్ గా నేను సమాజం లో అక్రమ తప్పుడు కేసుల బాధితుల న్యాయ పోరాట సమితి తరుపున నేను 0% క్రైమ్ కోసం నా జీవితం అంకితం కావాలనుకున్న నా కంటు నా పిల్లలు, భార్య,అమ్మ వీళ్ళతో పాటు సంవత్సరానికి ఒక్కసారి కొణిదెల సుష్మిత బర్త్ డే అంతే మార్చి నెలలో నే నా కూతురు,కొడుకు బర్త్ డే ఇదే నెలలో సుష్మిత బర్త్ డే సంవత్సరం ఈ మార్చి నెల కోసం డబ్బులను పోగుచేసుకుంట ఈ మార్చి నెల నాకు నిజమైన పండుగ నెల జీవితంలో అన్ని చూశా ...అన్ని అనుభవించ..ప్రశాంతంగా బ్రతికి మరణించాలను కుంటున్న ..ఒక మొదటి చూపులో కలిగిన నా భావం నేను మరణించే వరకు ఉండాలనేది నా భావన ... దయచేసి కొణిదెల సుష్మిత పుట్టిన రోజుకు కట్టే బ్యానర్స్, చేసే బర్త్ డే కార్యక్రమాలు మాకు సుష్మిత,సిబ్బంది సహకరించండి మా అభిమానని తీసేయకండి..మా ప్లెక్సీలు తొలగించకండి నేను బ్రతికేది మార్చి నెల కోసం మార్చి 10 తేది కోసం..అని తన జ్ఞాపకము గుర్తుచేసుకున్నాడు..తరాలు మారిన మెగాస్టార్ చిరంజీవి మీద వారి కుటుంబ సభ్యుల మీద ఇలానే ప్రేమ అభిమానం కొనసాగుతుంది తన వారసత్వంగా కొణిదెల సుష్మిత కొనసాగాలని ఆశిస్తూ... నేను మరణించే వరకు కొణిదెల సుష్మిత అభిమానీ గా ఉండి పోత నాకు ఎలాంటి ప్రయోజనాలు అవసరం లేదు తనతో కానీ తన ఫ్యామిలీ తో కానీ ..కేవలం తన మీద ప్రేమ తో అభిమానం తో ఇదంతా చేస్తున్నాం .. మనస్సులో ఉన్న భావన తెలియపర్చడం నాకు గతం లో వీలుకాలేదు అని ఆర్థికంగా స్థిరపడిన తర్వాత నే నా సొంత ఖర్చులతో సంఘం ను నడిపిస్తున్న అని తెలియచేశారు.. నా జీవితం లాయర్ గా అక్రమ తప్పుడు కేసుల బాధితుల న్యాయ పోరాటం కోసం ఉంటుంది అని చెప్పడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఒగ్గు కిరణ్ కార్యదర్శి,రాజు కోశాధికారి,సంతోష్ ఉపాధ్యక్షులు,నరేష్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు

# .అమృత్ 2 ట్యాంక్ పనులు ప్రారంభం 1.కోటి 40 లక్షలతో 16వ వార్డులో నిర్మాణం

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**

మక్తల్.నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డైరీ మత్స్య క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు ఎల్బీ కాలనీలో అమృత్ టు పథకంలో భాగంగా కోటి 40 లక్షల రూపాయల నిధులతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం ప్రారంభించినట్లు స్థానిక వార్డ్ కౌన్సిలర్ అల్కురి పావని తెలిపారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ అల్యూరి పావని మాట్లాడుతూ.మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో ఇప్పటికే 16వ వార్డులో కోట్లాది రూపాయల తో సీసీ రోడ్లు,డ్రైనేజీలు, పైప్ లైన్ పనులు చేపడుతున్నామని, తాజాగా వాటర్ ట్యాంక్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు మహేష్, ప్రభాకరన్, బలరాం నాయుడు, రాజశేఖర్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్యూరి రవికుమార్, వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, వల్లంపల్లి మధు, ప్రవీణ్ కుమార్, గురు రాజ్, అశీబదాస్ రావు ,మహమ్మద్ ,బాసిద్దీన్, ఉసాముద్దీన్ ,బోయ నరసింహ, రాము



, కడిచూర్ రాజేష్ కుమార్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి బై పాస్ రోడ్ విస్తరణ పనులను పరిశీలించిన జగ్గారెడ్డి.

**- బైపాస్ రోడ్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచన.**







**సంగారెడ్డి, మార్చ్ 11,మన మహతి న్యూస్ :**
సంగారెడ్డి బై పాస్ రోడ్ విస్తరణ కోసం జరుగుతున్న పనులను జగ్గారెడ్డి పరిశీలించారు. ఐబి గెస్ట్ హౌస్ నుండి ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ వరకు నడుచుకుంటూ వెళ్లి పనులు జరుగుతున్న తీరును నిర్మాణ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో ఇంటి వద్ద మూల పై సర్కిల్ రానున్న నేపథ్యంలో అక్కడ ఉన్న చెట్లను, నిర్మాణాలను సాధ్యమైనంత త్వరగా తొలగించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఐబి గెస్ట్ హౌస్ నుండి మొదలుకుని బసవేశ్వర విగ్రహం వరకు జరుగుతున్న విస్తరణ పనుల్లో వేగం పెంచాలని, రోడ్ పనుల్లో ఎలాంటి నాణ్యత లోపాలు ఉండకూడదని కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ జార్జ్ కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ పండిట్, పీఈటీ పోస్టుల అప్గ్రేడేషన్‌కు టిపిటిఎఫ్ నిరసన

**మన మహతి న్యూస్ టేకులపల్లి**


తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ట్రైబల్ వెల్ఫేర్ శాఖలో పండిట్, పీఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.
అనంతరం గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు, గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డికి మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా టిపిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ---
రాష్ట్రంలోని ఇతర యాజమాన్యాల్లో పండిట్, పీఈటీ పోస్టులు అప్గ్రేడ్ చేసి రెండేళ్లు పూర్తయ్యాయని, గిరిజన సంక్షేమ శాఖలో మాత్రం పెండింగ్‌లో ఉండటం వల్ల ఉపాధ్యాయులు నష్టపోతున్నారని అన్నారు. వెంటనే పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలని కోరారు.
25 ఏళ్లుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్లను రెగ్యులరైజ్ చేసి మినిమం టైం స్కేల్‌తో ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో పీఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలని, కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి ఉపాధ్యాయులకు పదోన్నతి అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుటారి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





# గాత్ర సంస్కృతిపై గీతం విద్యార్థులకు అవగాహన.






**సంగారెడ్డి, మార్చ్ 11,మన మహతి న్యూస్ :**గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్), హైదరాబాదులోని కళలు, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో బుధవారం గాన సంస్కృతి (వాయిస్ కల్చర్)పై హైబ్రిడ్ విధానంలో కార్యశాల నిర్వహించారు.చెన్నైలోని కే.ఎం. మ్యూజిక్ కన్జర్వేటరీ (ఏ.ఆర్. రెహమాన్ ఫౌండేషన్)లోని హిందుస్థానీ మ్యూజిక్ ఫ్యాకల్టీ డాక్టర్ హంబుల్ షైన్ ఈ కార్యశాలలో ప్రధాన శిక్షకుడిగా పాల్గొన్నారు. దీనిని ఆయన ఆన్ లైన్ లో నిర్వహించి, స్వర శిక్షణ యొక్క శాస్త్రీయ, కళాత్మక అంశాలపై విలువైన అంతర్దృష్టులను విద్యార్థులకు అందించారు.ఒక గాయకుడు తమ గొంతును ఉపయోగించే వివిధ స్థాయిలు లేదా శ్రేణులు (రేంజెస్) గొంతు కదలికలు, నాణ్యతలో మార్పులను బట్టి మారతాయని హంబుల్ షైన్ చెప్పారు. ఛాతీ స్వరం (ఛెస్ట్ వాయిస్) తక్కువ స్థాయి స్వరాలు, మధ్యమ స్థాయి, హెచ్చు స్థాయి స్వరాలు (హెడ్ వాయిస్), సాధారణ స్వరాలు (ఫాల్సెట్టో), అత్యంత హెచ్చు స్వరస్థాయి లేదా ఈల వంటి ధ్వని (విజిల్ రిజిస్టర్)లతో సహా వివిధ స్వర స్థాయిల గురించి ఆయన వివరించారు. గాయకులు రాగాలను తగిన స్వర శ్రేణిలో ఎలా సమర్థవంతంగా పాడగలరో తెలుపుతూ, అదే సమయంలో స్వరంలో హెచ్చుతగ్గులు (మాడ్యులేషన్), స్వరాన్ని స్పష్టంగా లేదా దూరం వరకు వినిపించేలా (ప్రొజెక్షన్) చేసే నియంత్రణా పద్ధతులను కూడా ప్రదర్శించారు. ఈ కార్యశాలలో సందర్భాను సారం శైలి (రిజిస్టర్ బ్లెండ్), రెండు అచ్చులు కలిసి ఒకే శబ్దాన్ని పలికే విధానం (వోవల్ బ్లెండ్) వంటి స్వర మిశ్రమ పద్ధతులను కూడా వివరించారు. ఇవి గానంలో శబ్ద సమతుల్యత (టోనల్ బ్యాలెన్స్), సున్నితమైన పరివర్తనలను సాధించడానికి అవసరమన్నారు. సాంకేతిక అంశాలతో పాటు, గానం యొక్క మానసిక కోణాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. గాత్ర ప్రదర్శనలో మానసిక సంసిద్ధత, నిరీక్షణ, ఏకాగ్రత, భావోద్వేగ సంబంధం యొక్క ప్రాముఖ్యతలను విశదీకరించారు.ఈ కార్యశాల చివర్లో విద్యార్థులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకోవడానికి ప్రోత్సహించారు. ఆయన చేసిన ఆచరణాత్మక సూచనలు, ప్రభావవంతమైన స్వర స్థాయిల యొక్క సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు సహాయపడింది.ఈ కార్యశాలను లలిత, ప్రదర్శన కళల విభాగ అధ్యాపకులు ఆనందు మురళి, దర్భా మృదురవళి నిర్వహించి, సమన్వయం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు వృత్తిపరమైన గాత్ర శిక్షణ పద్ధతులకు విలువైన అవగాహనను అందించడమే గాక, సంగీత ప్రదర్శనలో గాత్ర సంస్కృతిపై వారి అవగాహనను పెంచింది.

# ప్రజలకు ఉత్తమమైన సేవలను అందించాలి.

**- లైసెన్స్ సర్వేయర్లు నిబంధనల ప్రకారం ప్రజలకు ఉత్తమమైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.**



బుధవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలో లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న 69 మందికి లైసెన్స్ పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటికే సర్వేకు సంబంధించిన సమగ్ర శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ప్రైవేటు భూములతో పాటు నక్ష లేని గ్రామాలకు సర్వే చేయవచ్చన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రైవేట్ సర్వేయర్లకు పారితోషికం చెల్లించబడుతుందని తెలిపారు. ఆయా భూముల బౌండరీల సర్వేకు, ఇతర పనులకై దరఖాస్తు చేసుకున్న పౌరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలను అనుసరించి సర్వే చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ క్రమబద్ధీకరణకు కూడా లైసెన్స్ సర్వేయర్ల సేవలను ప్రభుత్వం వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. లైసెన్సు పొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపికైన వారందరికీ కలెక్టర్ లైసెన్స్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా సర్వే, భూ రికార్డుల అధికారి నూకరాజు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ గోవిందు, వివిధ మండలాల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి స్కూల్ ఫీజు చెల్లించిన లయన్స్ క్లబ్ మణుగూరు

**మన మహతి న్యూస్ మణుగూరు మార్చి 11:**

లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించారు. సింగరేణి హై స్కూల్లో 8వ తరగతి చదువుతున్న తండ్రిలేని విద్యార్థిని నాగవైష్ణవి పేదరికం కారణంగా స్కూల్ ఫీజు చెల్లించలేని పరిస్థితిని గుర్తించిన క్లబ్ సభ్యుడు చింతపల్లి రాంబాబు దాతృత్వంతో రూ.4,500 ఫీజును చెల్లించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు లయన్ డా. షేక్ మీరా హుస్సేన్, జోన్ చైర్‌పర్సన్ శెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ బాలిక విద్య ప్రోత్సాహం లక్ష్యంగా ఈ సహాయం అందించామని తెలిపారు. నాగవైష్ణవి విద్యను పదవ తరగతి వరకు క్లబ్ తరపున కొనసాగించేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. దేశ అభివృద్ధిలో బాలిక విద్య కీలకమని, పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదన్నారు.చింతపల్లి రాంబాబు సేవలు ఇతరులకు ఆదర్శమని పేర్కొన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ గ్లోబల్ కాజెస్‌తో పాటు విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. యువ వికాస్ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు ప్రేరణ తరగతులు, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.దాత చింతపల్లి రాంబాబుకు క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థిని తల్లి లింగోజు స్వప్న, ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి క్లబ్ సేవలను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగంపల్లి దయాకర్, క్లబ్ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, ట్రెజరర్ ఆడబాల నాగేశ్వరరావు, గాజుల రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ శ్రీ రిజ్వాన్ భాషా షేక్ ని అలంపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో



**గద్వాల జిల్లా :**మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతన కలెక్టర్ శ్రీ రిజ్వాన్ భాషా షేక్ ని అలంపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ.

**- పీ ఆర్ టి యుమండల విద్యాధికారి నిజాముద్దీన్**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పి ఆర్ టి యు టి ఎస్. కృష్ణ మండల శాఖ ఆధ్వర్యంలో 67 మంది విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్ చేతుల మీదుగా మండల అధ్యక్షులు దండు శేఖర్,ప్రధాన కార్యదర్శి యం ఆర్ అజయ్,జిల్లా కార్యదర్శి పి రాఘవేంద్ర,అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, కార్యదర్శి వి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు జి నాగరాజు,రంగారావు,టి రేణుక, రేణుక దేవి, అర్చన, లక్ష్మి, గోపాల్ తదితరులు విద్యార్థులకు ఎస్-ఎస్. సి ఎగ్జామ్స్ వరైటింగ్ పడ్స్ పంపిణీ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి,100% ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీ ఆర్ టి యు సంఘం అటు ఉపాధ్యాయుల ఇటు విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేసే అతి పెద్ద సంఘం అని కొనియాడారు.ఈ సందర్భంగా విద్యార్థులు పి ఆర్ టి యు సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు

# అక్రమ సంబంధం కోసం భర్త హత్య... భార్య, ప్రియుడికి జీవిత ఖైదు

**కీసర హత్య కేసులో కుషాయిగూడ కోర్టు కఠిన తీర్పు**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర, మార్చి 11:**
అక్రమ సంబంధం కోసం కట్టుకున్న భర్తను హత్య చేసిన భార్యకు, ఆమెకు సహకరించిన ప్రియుడికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ఆరేళ్ల క్రితం కీసరలో సంచలనం సృష్టించిన ఈ హత్య కేసులో నిందితులకు కుషాయిగూడ ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది.ఘటన వివరాలు:పోలీసుల కథనం ప్రకారం... కీసర మండలం అహ్మద్‌గూడ ఆర్జీకే కాలనీకి చెందిన బెరా రేణుక (37) అదే ప్రాంతానికి చెందిన దేవగాడ కిషోర్ (30) అనే గ్యాస్ కార్మికుడితో అక్రమ సంబంధం పెట్టుకుంది. తమ వివాహేతర సంబంధానికి భర్త బెరా వసంత్ అడ్డుగా ఉన్నాడని భావించిన రేణుక, అతడిని హత్య చేయాలని కిషోర్‌తో కలిసి పథకం వేసింది.2019 మార్చి 13వ తేదీ రాత్రి నిందితులిద్దరూ కలిసి వసంత్‌కు మోతాదుకు మించి మద్యం తాగించారు. అతడు స్పృహ కోల్పోయిన తరువాత కాళ్లు, చేతులు కట్టేసి చున్నీతో గొంతు బిగించి దారుణంగా హత్య చేశారు. అనంతరం నేరాన్ని కప్పిపుచ్చేందుకు వసంత్ మద్యం అతిగా సేవించి చనిపోయాడని నమ్మించేలా సీన్ క్రియేట్ చేసి పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు.
పోలీసుల పకడ్బందీ దర్యాప్తు:కేసును లోతుగా విచారించిన కీసర పోలీసులు శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాల ఆధారంగా ఇది



ప్రమాదవశాత్తూ జరిగిన మరణం కాదని, ముందే పథకం ప్రకారం జరిగిన హత్య అని నిరూపించారు. దర్యాప్తు అధికారి సేకరించిన బలమైన సాక్ష్యాధారాలు కోర్టులో నిందితులను దోషులుగా నిరూపించాయి.కోర్టు తీర్పు:సాక్ష్యాధారాలను పరిశీలించిన కుషాయిగూడ ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్



కోర్టు న్యాయమూర్తి నిందితులు బెరా రేణుక (ఏ1), దేవగాడ కిషోర్ (ఏ2)లకు జీవిత ఖైదు విధిస్తూ, ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

# గ్రామ గ్రామాన శ్రీ రామ రామోత్సవాలు నిర్వహించాలి

**మార్చ్ 19 ఉగాది నుండి ఏప్రిల్ 2 వీర హనుమాన్ విజయోత్సవ వరకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్.నియోజకవర్గం.రామాయణంలోని నీతిని ఆచరించాలివీహెచ్పీ సంఘటన మంత్రి కన్నెబోయిని వెంకట్ రామా యణంలో ఉన్న నీతిని ప్రతీ హిందువు నిత్య జీవితంలో ఆచరించాలని విశ్వహిందు పరిషత్ సంఘటన మంత్రి కన్నెబోయిన వెంకట్ అన్నారు. మక్తల్ ప్రఖండ కేంద్రంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి టెంపుల్ లో బుధువారం వీహెచ్పీ ప్రఖండ అధ్యక్షుడు సత్యనారాయణ నిర్వహించిన ప్రఖండ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినం నుంచి పది రోజుల పాటు ప్రతీ గ్రామంలో రామోత్సవ కార్యక్రమాలను నిర్వహించు కోవాలని కోరారుశ్రీరాముని గుణగణాలనుసనాతన ధర్మాన్ని ప్రజలకు వివరించాలన్నారు. హిందువులందరూ ఐక్యంగా జీవనం సాగించా సమావేశంలో వారు మాట్లాడుతున్న కన్నెబోయిన వెంకట్ కోరారు కార్యక్రమంలో వీహెచీపట్టణ ఉపాధ్యక్షుడు జుట్ల హనుమంతు, పట్టణ కార్యదర్శి మల్లికార్జునరావు, బజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ భీమేష్, ప్రఖండ సహ సంయోజక్ మూర్తి, శివ, అక్షయ్, శ్రీను, పర్సురం,శ్రీను, లింగం,తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌ను కలిసిన టీజీఈ జెఎసి నేతలు

- **ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వినతి**
- **సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్**
- **ఘనంగా సన్మానించిన జిల్లా జేపీసీ ప్రతినిధులు**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మార్చి 11**
మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ (ఐఏఎస్) ని జిల్లా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధుల బృందం బుధవారం మర్యాదపూర్వకంగా కలిసింది. జిల్లా జేఏసీ చైర్మన్ బి. రవి ప్రకాష్ నేతృత్వంలో అడిషనల్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సమస్యలపై చర్చ: జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు కార్మిక సంఘాలకు ఎదురవుతున్న పలు సమస్యలను ఈ సందర్భంగా జేఏసీ నాయకులు అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపి, ఉద్యోగులకు సహకరించాలని వారు కోరారు. హామీ ఇచ్చిన కలెక్టర్: ఉద్యోగ సంఘాల విన్నపంపై అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జిల్లా యంత్రాంగం తరపున



ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.పాల్గొన్న నాయకులు:ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ జిల్లా ప్రతినిధులు వై. రమేశ్వర్ గౌడ్ (అదనపు జనరల్ సెక్రటరీ), బి. వెంకటేశ్వర్లు (కో--చైర్మన్), వైస్ చైర్మన్‌లు ఎం. మధన్ రెడ్డి, ఎం. విఠల్, ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు.అలాగే డిప్యూటీ సెక్రటరీ బి. భారత్ కుమార్, నాయకులు యాదగిరి, మహేష్, శ్రీనివాస్, నాచారయ్య, మల్కాజ్‌గిరి టీజీఎన్జీవో యూనిట్ సెక్రటరీ శ్రీనివాస్, కలెక్టరేట్ పీజీఎన్జీవో అధ్యక్షుడు కార్తిక్, సెక్రటరీ అక్షయ్, ఉమాకాంత్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చాతకొండ హై స్కూల్‌లో పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేసిన చాతకొండ 6వ బెటాలియన్ పోలీస్ టీం

**- రక్షణలోనే కాదు సేవా కార్యక్రమాలలో 6వ బెటాలియన్ పోలీస్ టీం**




**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**
లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని చాతకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు చాతకొండ 6వ బెటాలియన్ పోలీస్ టీం ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ లను హెచ్ ఎం అండ్ ఎంఇఓ పి.కృష్ణయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. మార్చి 14 నుంచి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు శ్రద్ధగా చదివి శాతం వందకు వంద ఉత్తీర్ణులు కావాలని వక్తలు 6వ బెటాలియన్ పోలీస్ టీం సూచించారు. పరీక్షలకు భయపడకుండా మనోధైర్యంతో రాయాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు పోలీస్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య తో పాటు పాఠశాల ఉపాద్యాయులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో పారిశుద్ధ్య కార్యక్రమాలు





**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళి కలో భాగంగా 6వ రోజు సందర్భంగా అశోక్ నగర్ కాలనీలో విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీలోని వివిధ వార్డుల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచ ారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బందితో పాటు 1వ వార్డు సభ్యుడు జర్పుల మురళి, 8వ వార్డు సభ్యురాలు పడాల రమ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక: కొత్తగూడెం 55వ డివిజన్‌లో పనుల శరవేగం



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ కూలీ లైన్‌లో పనులు ప్రారంభమయ్యాయి. డివిజన్ కార్పొరేటర్ సింగర్ హరిహరన్, మాజీ కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్ సురేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని కార్పొరేటర్ చదివి వినిపించి వార్డు పెద్దలు, మహిళలు, మున్సిపల్ కార్మికులు, అధికారులతో ప్రతిజ్ఞ చేపించారు.ఈనెల 15వ తేదీ వరకు చేపట్టాల్సిన పనులను వివరించారు. డివిజన్‌లో కాలువల శుభ్రత, చెత్తాచెదారం తొలగింపు, పిచ్చిమొక్కల నిర్మూలన, దోమల నివారణ మందులు--బ్లీచింగ్ చల్లడం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ప్రజలకు ఇబ్బందిగా ఉన్న కోతులు, కుక్కలను పట్టివేయడం, విద్యుత్ సమస్యల పరిష్కారం, కరెంటు స్తంభాలకు లైట్లు ఏర్పాటు, డ్రైడే--ఫ్రైడే నిర్వహణ, కమ్యూనిటీ హాల్ శుభ్రపరిచే పనులు చేయనున్నారు. అంగన్వాడీ కేంద్రాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, ఆసుపత్రులను తనిఖీ చేయనున్నారు.55వ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దే ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ సురేష్, జవాన్ నవీన్, మున్సిపల్ ప్రత్యేక అధికారులు, సిబ్బంది, డ్వాక్రా సంఘాల సభ్యులు, వార్డు పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# గోదుమకుంటలో విషాదం: కూల్‌డ్రింక్‌లో విషం కలుపుకుని వ్యక్తి ఆత్మహత్య

**- కుటుంబ కలహాలే కారణమని ప్రాథమిక నిర్ధారణ**
**- గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**
**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కీసర పోలీసులు**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర, మార్చి 11**
కుటుంబ కలహాలు ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి కూల్‌డ్రింక్‌లో విషం కలుపుకుని సేవించి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదుమకుంట గ్రామంలో చోటుచేసుకుంది.

ఘటన వివరాల్లోకి వెళ్తే..పోలీసుల కథనం ప్రకారం, గోదుమకుంట గ్రామానికి చెందిన చిరా లక్ష్మయ్య (50) వృత్తిరీత్యా కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత కొంతకాలంగా ఆయన కుటుంబంలో కలహాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి లోనైన లక్ష్మయ్య, మంగళవారం (మార్చి 10న) థమ్స్ అప్ కూల్‌డ్రింక్‌లో గుర్తుతెలియని విష పదార్థాన్ని కలుపుకుని సేవించారు.గాంధీ ఆసుపత్రిలో మృతి:లక్ష్మయ్య అస్వస్థతకు గురికావడాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనను రక్షించేందుకు శ్రమించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో బుధవారం ఉదయం 9:58 గంటలకు లక్ష్మయ్య తుదిశ్వాస విడిచారు.పోలీసుల దర్యాప్తు:మృతుడి కుమారుడు చిరా రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు కీసర ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు తెలిపారు. ఆత్మహత్యకు గల పూర్తి కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# కొలిక పూడి మార్నింగ్ వాకులో జై భీమ్ - జర్నలిస్ట్ - సామాజిక-ప్రతిపక్ష నేత మెహర్ బాబా గృహంలో ఆత్మీయ పలకరింపులు తో

**- శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 12**



బుధవారం మార్నింగ్ వాక్ లో సామాజిక,ప్రతిపక్ష నేత,జై భీమ్ జర్నలిస్ట్ మెహర్ బాబా గృహంలో శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆత్మీయ పలకరింపుల తో ముచ్చటించిన శాసనసభ్యులు

ఈ సందర్భంగా మెహర్ బాబా మాట్లాడుతూ ఇదే ఆత్మీయతను ఇన్నాళ్లు కోల్పోయారని నియోజకవర్గంలోకి మీరు వచ్చిన దగ్గర నుండి ప్రతి విషయంలోనే మీకు సహకరించారని ఇటు జర్నలిస్టుగా సామాజిక వేతగా ఇటు మాదిగ కులస్తుడిగా మీకు అన్ని విధాలుగా సహకరించాలని మీ వద్దకు ఎన్నోసార్లు వచ్చిన మీరు పట్టించుకోలేదని ఈరోజు ఆత్మీయంగా మా గృహ
మా గృహానికి వచ్చినందుకు సంతోషంగా ఉందని ఇటువంటి ఆత్మీయ పలకరింపులు తో మాదిగ మిత్రులందరిని ఆత్మీయతగా దగ్గరకు తీయాలని గత కొన్ని రోజుల నుండి నడుస్తున్న తిరువూరు నియోజవర్గ వివాదాలలో మీ చుట్టూ ఉండి మీతో తిరిగి ఈరోజు మిమ్ములను విమర్శించే కొందరిని చూస్తూ ఉంటే మా దళిత మాదిగల రక్తము మరిగిపోతుందని ఇన్నాళ్లు
మీ ఎనుక సరైన దళిత టీము లేనందువలనే ఈరోజు మీ వర్గంలో మీపై కుమ్ములాటుగా దిగుతున్నారని నేను గతంలోనే మీకు చాలా సార్లు వివరించానని ఇకనైనా మీతో పాటు మీ కోసం నిలబడే దళిత యువకులకు ప్రాధాన్యతనిస్తూ ఈ ఆత్మీయ పలకరింపులు ఎప్పుడూ ఉండాలని సామాజికవేత్త,దళిత నేత మెహర్ బాబా విజ్ఞప్తి చేశారు.

# అక్రమంగా విక్రయిస్తున్న గ్యాస్ సిలిండర్లు



**చింతకాని మండలం** నాగులవంచ గ్రామం యుద్ధ పరిణామం చూపించి ఎక్కువ ధరకు గ్యాస్ సిలిండర్లు అమ్ముతూ సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు సంబంధిత గ్యాస్ ఏజెన్సీకి మరియు చింతకాని మండలం మర్వో గారికి దృష్టికి తీసుకెళ్లినా సరే పట్టించుకోని దృష్టికి ఏర్పడింది. సామాన్య పౌరుడు గ్యాస్ తీసుకోవాలి అంటే బుకింగ్ నెంబర్ లేకుండా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది అలాంటిది ఒక షాపులో 20 నుండి 30 వరకు గ్యాస్ సిలిండర్లను ఎలా సప్లై చేస్తున్నారు కేంద్ర ప్రభుత్వం అందరికీ సరిపడా నిలువలు ఉన్నాయి అని తెలియజేసిన సరే మధ్యవర్తులు ఇలాంటి అవకాశాన్ని ఉపయోగించుకొని డబ్బు సంపాదించుకునే ప్రయత్నం చేస్తున్నారు ఈ విషయాన్ని ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లినా సరే పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది అని నాగులవంచ గ్రామ ప్రజలు వాపోతున్నారు.

# వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాల పంపిణీ - 'భూదాన్ భూములు ఎప్పటికైనా పేదలవే'



**ఖమ్మం** పట్టణంలో వెలుగుమట్ల బాధితులకు భూదాన్ భూముల్లో ఇళ్లు కూల్చినచోటే ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావులు పాల్గొన్నారు. 311 మందికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామన్న ప్రభుత్వం హామీ ఇచ్చింది. స్వగ్రామంలో సొంతస్థలం ఉన్న 101 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 726 ఇళ్లు కూల్చినట్లు అధికారులు గుర్తించారు.వెలుగుమట్లలో 1953 నుంచి 31 ఎకరాల భూమి భూదాన్ భూమిగా ఉందని, వెంకట రాజారాం అనే రైతు భూదాన్ ట్రస్టుకు 31.1 ఎకరాలు రాసిచ్చినట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్? దురిశెట్టి పేర్కొన్నారు. పక్కన ఉన్న మిగతా భూమి అంతా పట్టా భూములుగా ఉందని స్పష్టం చేశారు.కొందరు రాజకీయం చేశారు : ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమన్నారు. నిజమైన పేదలు అయ్యుంటే ఇల్లు లేని వారు ఉండొద్దనేది తమ ఆశయమన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామన్న ఆయన ఇల్లు మంజూరు చేయటమే కాదు, నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు కూడా చెల్లిస్తున్నట్లు తెలిపారు. పేదల నిస్సహాయతను అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయం చేశారని విమర్శించారు. పేదలకు నిజంగా మేలు చేయాలనే ఆలోచన లేకపోయినా రాజకీయం చేశారని మండిపడ్డారు.అమాయకులను మోసం చేసి కొందరు రూ.లక్షల్లో వసూలు చేశారన్న భట్టి వెలుగుమట్ల పేదలకు కనీస వసతులు కల్పించాలని తాము కూడా అడిగామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ ఎందుకు ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. పేదలను కొందరు మోసం చేశారని కోర్టు చెప్పిందన్న ఆయన తాము మానవీయ కోణంలో ఆలోచించి వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నట్లు తెలిపారు. నిజమైన పేదలకు ఇంటిస్థలంతో పాటు, ఇంటినిర్మాణం చేసి ఇస్తామన్నారు. 412 మందిని అధికారికంగా గుర్తించి చట్టపరంగా పట్టాలు అందిజేశామన్నారు.101 మందికి ఇందిరమ్మ ఇల్లు : ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారని, ఇకపై ఎవరూ బెదిరించలేరని, డబ్బు కూడా వసూలు చేయలేరని భట్టి విక్రమార్క తెలిపారు. పట్టాలు పొందినవారి ఇకపై నిర్భయంగా జీవించవచ్చన్నారు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. కొందరు వారి స్వగ్రామంలో ఇంటి స్థలం ఉంది ఇందిరమ్మ ఇళ్లు కావాలని కోరారన్న ఆయన అలా అడిగిన 101 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేదల వద్ద డబ్బులు వసూలు చేసిన వారి వివరాలు పోలీసులకు చెప్పాలని, దళారుల నుంచి డబ్బు రికవరీ చేసి మళ్లీ పేదలకు ఇప్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. వెలుగుమట్లలో అత్యున్నత ప్రమాణాలతో స్కూల్ నిర్మించి ఇస్తామని, మిగిలిన భూమిని కూడా కేవలం పేదల కోసమే వినియోగిస్తామన్నారు. లీగల్‌గా లేఔట్ చేసి ఇళ్ల స్థలం ఇచ్చామని, మౌలిక సదుపాయాలను కూడా త్వరలోనే కల్పిస్తామన్నారు.బాధితులకు న్యాయం చేస్తున్నాం : ఏ జిల్లా వారికైనా ఇంటి స్థలం లేకుంటే ఇంటి పట్టాలు ఇస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. వెలుగుమట్లలో 412 మంది బాధితులకు న్యాయం చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి భూదాన్ భూముల్లో 311 మందికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. మరో 101 మంది తమకు సొంత స్థలం ఉందని చెప్పారని అక్కడ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.వెలుగుమట్ల పేదలను కొన్ని ముఠాలు మోసం చేశాయని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. భూదాన్ ట్రస్టు సభ్యులుగా పేరు చెప్పుకొని మోసం చేసినట్లు తెలిపారు. ఇన్నాళ్లు ఈ కేసు కోర్టులో ఉన్నందువల్లే వెలుగుమట్లలో సరైన సదుపాయాలు కల్పించలేకపోయాం అని వెల్లడించారు.వెలుగుమట్ల భూముల విషయంలో మొత్తం గందరగోళం నెలకొందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. పేదలను భూమాఫియా మోసం చేసి గందరగోళానికి కారణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదల వద్ద భూమాఫియా రూ.3 లక్షల వరకు వసూలు చేసిందన్నారు. పేదలను మోసం చేసిన భూమాఫియాపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఇంటి పట్టాలతో పాటు పేదలకు కనీస సౌకర్యాలు కల్పి కొందరు మోసం చేశారని కోర్టు చెప్పిందన్న ఆయన తాము మానవీయ కోణంలో ఆలోచించి వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నట్లు తెలిపారు. నిజమైన పేదలకు ఇంటిస్థలంతో పాటు, ఇంటినిర్మాణం చేసి ఇస్తామన్నారు. 412 మందిని అధికారికంగా గుర్తించి చట్టపరంగా పట్టాలు అందిజేశామన్నారు.101 మందికి ఇందిరమ్మ ఇల్లు : ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారని, ఇకపై ఎవరూ బెదిరించలేరని, డబ్బు కూడా వసూలు చేయలేరని భట్టి విక్రమార్క తెలిపారు. పట్టాలు పొందినవారి ఇకపై నిర్భయంగా జీవించవచ్చన్నారు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. కొందరు వారి స్వగ్రామంలో ఇంటి స్థలం ఉంది ఇందిరమ్మ ఇళ్లు కావాలని కోరారన్న ఆయన అలా అడిగిన 101 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేదల వద్ద డబ్బులు వసూలు చేసిన వారి వివరాలు పోలీసులకు చెప్పాలని, దళారుల నుంచి డబ్బు రికవరీ చేసి మళ్లీ పేదలకు ఇప్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. వెలుగుమట్లలో అత్యున్నత ప్రమాణాలతో స్కూల్ నిర్మించి ఇస్తామని, మిగిలిన భూమిని కూడా కేవలం పేదల కోసమే వినియోగిస్తామన్నారు. లీగల్‌గా లేఔట్ చేసి ఇళ్ల స్థలం ఇచ్చామని, మౌలిక సదుపాయాలను కూడా త్వరలోనే కల్పిస్తామన్నారు.బాధితులకు న్యాయం చేస్తున్నాం : ఏ జిల్లా వారికైనా ఇంటి స్థలం లేకుంటే ఇంటి పట్టాలు ఇస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. వెలుగుమట్లలో 412 మంది బాధితులకు న్యాయం చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి భూదాన్ భూముల్లో 311 మందికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. మంంచాలన్నారు.

## తిరువూరు రాజుపేటలో 4.60 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత




**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 12**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలంలోని రాజుపేట గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. పీడీఎస్ డీటీ - కొంగర.శ్వేత, వీఆర్వో సత్తార్ బుధవారం ముందస్తు సమాచారం మేరకు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యం లోడుతో వెళ్తున్న ఒక ఆటోను తనిఖీ చేయగా అందులో సుమారు 4.60 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు.అధికారులు వెంటనే ఆటోను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ ఘటనపై ఉన్నాధికారుల ఆదేశాల మేరకు నిందితులపై 6-ఏ.కింద కేసు నమోదు చేసినట్లు పీడీఎస్ డీటీ కొంగర శ్వేత తెలిపారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## ప్యాం క్రియాస్ వ్యాధితో బాధపడుతున్న గొనెలా హేమంత్ - 3,25,000/ ఎల్ ఓ సి మంజూరు చేయించిన శాసనసభ్యులు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 12**
తిరువూరు పట్టణంలో 5.వ వార్డుకు చెందిన గోనెలా హేమంత్ సన్నాఫ్, రామకృష్ణ ప్యాంక్రియాస్ (క్లోమగ్రంధి) వ్యాధితో ఆసుపత్రిలో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందితో ఉన్న వారి కుటుంబ సభ్యులు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ని సంప్రదించగా వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 3,25,000/- రూపాయల ( ఎల్ ఓ సి) మంజూరు చేపించడం జరిగింది.ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మాకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కి రుణపడి ఉంటాము అని తెలియజేసిన - లబ్ధిదారుని తండ్రి రామకృష్ణ.ఆపరేషన్ నిమిత్తం 3,25,000/- ( ఎల్ ఓ సి ) మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి మరియు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కుటుంబసభ్యులు.కార్యక్రమంలో తిరువూరు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## గంపలగూడెం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన - శాసనసభ్యులు కొలికపూడి



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ గంపలగూడెం న్యూస్,మార్చి.12**
గంపలగూడెం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి బాధ్యతల ఇండ్లకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకుని బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుకనుమూరు,పెద కొమిరా మేడూరు,పెనుగొలను, ఊటుకూరు,ఉమ్మడి దేవరపల్లి, నెమలి,గొల్లపూడి, ఈ,8,గ్రామాలలో మొత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కుల సంఖ్య : 14, మొత్తం చెక్కుల అమౌంటు 6,42,780. పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మల్లవరపు చైతన్య,బుస కృష్ణ,గంద్రెడ్డి వెంకటలక్ష్మి,నల్లగట్ల తరుణి, అజయ్,గోపి,ప్రతాప్,అంజి,అధికారులు,నాయకులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ముక్ ప్రజా గళం 2-వ వార్షికోత్సవ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన - ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ నందిగామ న్యూస్,మార్చి. 12**
ముక్ ప్రజా గళం 2,వ వార్షికోత్సవ నూతన సంవత్సర క్యాలెండర్ ను నందిగామ శాసనసభ్యులు వారి కార్యాలయంలో ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య
ఈ సందర్భంగా సొంత ఛానల్ తో పాటు డెమోక్రసీ దినపత్రికలో గత రెండు సంవత్సరాల నుండి మీ వార్తలు మేము ప్రచురిస్తూ కవర్ చేస్తున్నామని తెలిపిన ముక్ ప్రజా గళం యూట్యూబ్ ఛానల్ చైర్మన్ - డెమోక్రసీ స్టేట్ కోఆర్డినేటర్ మెహర్ బాబా

## కలెక్టర్ ఆదేశాలతో ఏ.కొండూరు మామిళ్ళ చెరువుకు సాగునీరు విడుదల - జిల్లా కలెక్టర్ కు - జల వనరుల శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన

**- ఏ.కొండూరు మండలం రామచంద్రాపురం రైతులు!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏకొండూరు న్యూస్,మార్చి. 12**
ఎ. కొండూరు,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ఆదేశాల మేరకు ఎ.కొండూరు మండలంలోని చీమలపాడు గ్రామపంచాయతీ పెద్ద చెరువు నుండి రామచంద్రాపురం గ్రామంలోని మామిళ్ళ చెరువుకు సాగునీటిని విడుదల చేశారు. సాగునీటి సమస్యపై రైతులు పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో,చివరకు అధికారుల చర్యలతో నీటి విడుదల జరిగింది.చీమలపాడు రైతులు మరియు సాగునీటి సంఘం సభ్యులు కలిసి చేసిన తీర్మానం మేరకు జలవనరుల శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. జలవనరుల శాఖ డీఈ ఉమా శంకర్,ఏఈ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో పెద్ద చెరువు తూము నుంచి మామిళ్ళ చెరువుకు వ్యవసాయ సాగునీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా డీఈ ఉమా శంకర్ మాట్లాడుతూ,పెద్ద చెరువులో నిల్వ ఉన్న నీటిని అడుగుమేర ఎత్తి మామిళ్ళ చెరువుకు సాగునీటిని పంపించామని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నీటిని కేవలం వ్యవసాయ అవసరాల కోసం మాత్రమే విడుదల చేసినట్లు ఆయన స్పష్టం చేశారు రైతులు నీటిని సమర్థవంతంగా వినియోగించుకుని పంటలను సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చీమలపాడు సాగునీటి సంఘం చైర్మన్ పాకాల ఆంజనేయులు,రామచంద్రాపురం సాగునీటి సంఘం చైర్మన్ గాదే జమలరెడ్డి,టీసీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు. రైతులు సాగునీరు విడుదలపై సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్‌కు మరియు జలవనరుల శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆహ్వానం మేరకు జెన్ నెక్స్ట్ హై స్కూల్‌లో ప్రేరణ తరగతులు




**మన మహతి న్యూస్ హైద్రాబాద్** లయన్స్ క్లబ్ స్టేట్ బాడీ (తెలంగాణ) ఆహ్వానం మేరకు గంగావత్ వెంకన్న జెన్ నెక్స్ట్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఆయన ప్రస్తుతం ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా జెన్ నెక్స్ట్ హై స్కూల్లో 10వ తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణ తరగతులు నిర్వహించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడులు, వాటి నుండి బయటపడే మార్గాలు, లక్ష్య సాధనకు అవసరమైన కృషి గురించి ఆయన దిశానిర్దేశం చేశారు. భావి భారత పౌరులుగా స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.
అలాగే భారత విమానయాన రంగంపై డెమో తరగతులు నిర్వహించి, విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ స్టేట్ బాడీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, మాజీ ప్రెసిడెంట్లు, సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి: ఎంఇఓ పి .కృష్ణయ్య

**- క్రమశిక్షణతో చదువుకుంటే తప్పక విజయం**




**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవి పల్లి మండలం చాతకొండ హై స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండలం ఎంఈఓ పి. కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని క్రమశిక్షణతో చదువుకుంటే తప్పక విజయం సాధిస్తారని తెలిపారు. పదో తరగతి తర్వాత తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తును నిర్ణయిస్తాయని పేర్కొన్నారు.గురువుల పట్ల గౌరవం, తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞతాభావం కలిగి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీస్సులు అందజేసి, జ్ఞాపికలు అందించారు.
విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను పంచుకుంటూ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ఆనందభరిత వాతావరణంలో ముగిసింది.

## ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్ల పంపిణీ




**మన మహతి న్యూస్ కొత్తగూడెం** ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలోని బూడిదగడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు మరియు జామెట్రీ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రీ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి హాజరై విద్యార్థులకు పరీక్షా కిట్లను అందజేశారు. రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఉపయోగపడేలా ఈ సామగ్రిని పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఫౌండేషన్ సేవలను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.
కార్యక్రమానికి స్పాన్సర్లుగా ప్రకాష్ ప్రజాపతి, నింబరం ప్రజాపతి సహకరించగా, ఫౌండేషన్ సభ్యులు నవీన్, సత్తయ్య సాయి, విక్కీ, ప్రవీణ్, సన్నీ పాల్గొన్నారు. సహాయం అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## బటర్ ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బట్టలు,చెప్పుల పంపిణ



**మన మహతి న్యూస్ పాల్వంచ** పాల్వంచ మండలంలోని బంద్రుగొండ గ్రామపంచాయతీ పరిధి కోయగట్టు గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో చదువుతున్న నిరుపేద 40 మంది విద్యార్థులకు బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విలువైన బట్టలు, చెప్పులు పంపిణీ చేశారు. చిన్నారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ నీలేష్ ఇండియన్, వాలంటీర్ రూప్లా నాయక్, గ్రామ సర్పంచ్, అంగన్‌వాడీ టీచర్ సుజాత మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎల్‌డీ పల్లి అంగన్వాడి కేంద్రంలో టీకాల శిబిరం




**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఎల్‌డీ పల్లి అంగన్వాడి సెంటర్--1లో టీకాల శిబిరం నిర్వహించారు. శిబిరంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నియమిత టీకాలు అందజేశారు.కార్యక్రమంలో డా. పుష్ప భారతి, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్త యశోద, అంగన్వాడి టీచర్ అంజమ్మ పాల్గొన్నారు. అధికారులు ప్రజలు టీకాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

## లక్ష్మీదేవి పల్లి అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల విరాళం



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** స్థానిక మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి అంగన్‌వాడీ కేంద్రం--1కు గూడూరు శ్రీరాములు, రాజేశ్వరి, కిరణ్, మంజుల్, తనీష్ చిన్నారి అంగన్‌వాడీ విద్యార్థుల సౌకర్యార్థం కుర్చీలు విరాళంగా అందజేశారు. దాతలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com